తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక





హైదరాబాద్ | బుధవారం | 08 - 07 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 3


## ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులపై మాట్లాడేముందు..

# కాంగ్రెస్‌లో ఆయన స్థానమేంటో తెలుసుకుని మాట్లాడాలి

## మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి

- పొల్లుపొల్లు..పొట్టుపొట్టు అంటే ప్రజలకు ఇప్పుడు అర్థమవుతుంది
- తండ్రీకొడుకులు నియోజకవర్గాన్ని ఆగం చేస్తున్నారు
- ఎమ్మెల్యే ఆస్తులెలా పెరుగుతున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలి

**ప్రజావారధి/మోత్కూరు**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బీఆర్ఎస్ నాయకులపై నోరు పారేసుకునే ముందు కాంగ్రెస్‌లో ఆయన స్థానమేంటో తెలుసుకోవాలని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వంత పార్టీ నాయకులను, కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో ఎమ్మెల్యే కేడర్ తిరుగుబాటు చేసి దుమ్మెత్తిపోస్తుందన్నారు. కాంగ్రెస్ కేడర్‌ను, ప్రజలకు ఏదో చేస్తాడని ఎన్నికల్లో సామేల్‌కు పొట్టుపొట్టు.. పొల్లు పొల్లు అని చప్పట్లు కొట్టిన ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఇప్పుడు పొట్టుపొట్టు.. పొల్లు పొల్లు అంటే ఏమిటో ఇప్పుడు అర్థమవుతుందన్నారు. అభివృద్ధిని విస్మరించి ఎమ్మెల్యే, ఆయన కొడుకు నియోజకవర్గాన్ని ఆగం చేస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. పదవులను అమ్ముకోవడం, పదవి వచ్చిన తర్వాత ప్రజలను దోచుకోవడం తప్ప ఎమ్మెల్యే సామేల్ చేసిందేమి లేదన్నారు.



మోత్కూరు మున్సిపాలిటీకి ప్రభుత్వం ఇచ్చిన రూ.15 కోట్ల నిధుల విషయంలో స్వంత పార్టీ కౌన్సిలర్లే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని, కమిషన్లకు కక్కుర్తి పడి నిధులను అడ్డుకుంటున్న ఎమ్మెల్యే సామేల్‌పై ప్రజలకు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజలు పార్టీలకతీతంగా ఎమ్మెల్యే సామేల్ పోవాలి..కిశోర్ రావాలని అని కోరుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెచ్చిన నిధులతోనే ఇప్పటి వరకు అభివృద్ధి పనులు జరిగాయని, ఉన్న నిధులతో పనులు చేయడం చేతకావడం లేదని, మూడేళ్ల కాలంలో స్వంతంగా తెచ్చిన నిధులతో చేసిన అభివృద్దేమిటో, ఎమ్మెల్యే ఆస్తులు మాత్రం ఎలా పైపైకి పోతున్నాయో ప్రజలకు చెప్పాలన్నారు.

ప్రజావారధి
తెలంగాణ
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
బుధవారం



# ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బందెల శ్రీను
- మోత్కూరులో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం



ప్రజావారధి/మోత్కూరు

ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ ద్వారా పార్లమెంట్‌లో ఆమోదించి చట్టభద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మోత్కూరు మండల అధ్యక్షుడు బందెల శ్రీను కోరారు. ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఎస్సీల్లోని 59 కులాలకు వర్గీకరణ ద్వారా మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు. ప్రైవేట్ విద్యా, వైద్య రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, పారిశుధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేసి నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, దళితులపై దాడుల నివారణకు అట్రాసిటీ చట్టం కఠినంగా అమలు చేయాలని, పేద విద్యార్థులకు ప్రైవేట్ ఫీజు నియంత్రణ చేసి ఉచిత విద్య కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కూరెళ్ల సైదులు, అధికార ప్రతినిధి చెడిపెల్లి ఆదిత్య, నాయకులు గనపాక నవీన్, మేడి వినయ్, మెంట సునీల్, నల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## చేనేత సంఘం ఎన్నికల్లో

# కార్మికుల సంక్షేమం కోసం పనిచేసేవారినే ఎన్నుకోవాలి

### చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు



ప్రజావారధి/మోత్కూరు

చేనేత సంఘం ఎన్నికల్లో కార్మికుల సంక్షేమం కోసం పనిచేసే వారినే ఎన్నుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత వృత్తిపై అవగాహన ఉండి, సంఘ అభివృద్ధి, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకులనే చేనేత సహకార సంఘాల్లో ప్రతినిధులుగా ఎన్నుకుంటే సంఘానికి, కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. చేనేత సహకార సంఘాల్లో క్యాష్ క్రెడిట్ అప్పులు పెరిగి కార్మికులకు పని కల్పించలేని పరిస్థితిలో ఉన్నాయని, దీనికి తోడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెస్కో ద్వారా కొనుగోలు చేయాల్సిన బట్టలను ప్రైవేట్ సంస్థల నుండి టెండర్ ద్వారా కొనుగోలు చేయాలనే ఆలోచన చేయడం చేనేత కార్మికుల పొట్టకొట్టడమేనన్నారు. ప్రభుత్వ చర్యలతో చేనేత సహకార సంఘాలు టెస్కో నిర్వీర్యమయ్యే ప్రమాదమేర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ అప్పులను ప్రభుత్వం మాఫీ చేయాలని, నూలు బట్టలపై జీఎస్టీని పూర్తిగా ఎత్తేయాలని డిమాండ్ చేశారు.



# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**ప్రజావారధి/మోత్కూరు**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు అందజేశారు. కొండగడప గ్రామానికి చెందిన కడియం రవీందర్‌కు రూ.35500, ఎడ్ల సరితకు రూ.40 వేల చెక్కులు మంజూరు కాగా మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు, జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, చింతల విజయ భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, బద్దం నాగార్జును రెడ్డి, గడ్డం లక్ష్మయ్య, మెంట యాదగిరి, కూరెళ్ల రాములు, లెంకల వేణు, కారుపోతుల శ్రీను, మొగుళ్ల వెంకట్ రెడ్డి, పల్లె భిక్షం, బత్తిని శేఖర్, పట్టూరి అంజయ్య, ఉయ్యాల అంజయ్య, డి.రంగారెడ్డి, కళ్లెం నర్సయ్య, మోత్కూరు సురేష్, అంబటి నాగరాజు, విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోత్కూరు మండల అధ్యక్షుడు బాలరాజుకు సన్మానం

**ప్రజావారధి/మోత్కూరు**



కాంగ్రెస్ మోత్కూరు మండల నూతన అధ్యక్షునిగా నియమితులైన రాచకొండ బాలరాజును మంగళవారం మోత్కూరులో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, చింతల విజయ భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, బద్దం నాగార్జునరెడ్డి, గడ్డం లక్ష్మయ్య, మెంట యాదగిరి, కూరెళ్ల రాములు, లెంకల వేణు, కారుపోతుల శ్రీను, మొగుళ్ల వెంకట్ రెడ్డి, పల్లె భిక్షం, బత్తిని శేఖర్, పట్టూరి అంజయ్య, ఉయ్యాల అంజయ్య, డి.రంగారెడ్డి, కళ్లెం నర్సయ్య, మోత్కూరు సురేష్, అంబటి నాగరాజు, విజయ్ కుమార్, అశోక్ రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.